
క్లుప్తంగా

సోమేశ్వరాలయంలో దేవతామూర్తుల ప్రతిష్ఠాపన



కాజీపేట: కాజీపేట పట్టణ పరిధిలోని సోమిడి లోని సోమేశ్వరాలయంలో పలు దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు రెండో రోజు ఆదివారం కొనసాగాయి. ప్రతిష్ఠ వైదిక నిర్వాహకులు ఐనవోలు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో నాగేంద్రస్వామి, భక్తాంజనేయస్వామి, నవగ్రహ మూర్తులకు మూలమంత్ర హవనం, పంచగవ్య ప్రాసనం, జలాధివాస, ధాన్యాధివాస పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో విగ్రహ దాతలు సుంచు అశోక్ – కవిత, చింతకుంట ప్రవీణ్‌కుమార్ – స్రవంతి, గ్రామ పెద్దలు సుంచు చంద్రయ్య, శ్రీహరి, పోలు సాంబమూర్తి, పెసర రాజు, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



మడికొండ: గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ పరిధిలోని మడికొండ అయోధ్యపురం రోడ్డులోని ఎంఎస్‌ఆర్ నగర్ కాలనీకి చెందిన 15మంది నిరుపేదలకు నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం నిత్యావసర సరుకులను ఆదివారం అందజేశారు. మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, జీ.రాజు, అనిల్‌కుమార్, సాయిలు, వినయ్, గణేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

హసన్‌పర్తి: ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించిన సీతంపేటకు చెందిన గొల్లె బొందయ్య కుటుంబానికి స్థానిక ఎంపీటీసీ బండారి రజిత చేయూతనందించారు. ఈ సందర్భంగా మృతుడి కుమారులు రాజయ్య, కృష్ణమూర్తి, కుమారస్వామి, తిరుపతిని ఆదివారం పరామర్శించి బియ్యం అందించారు. స్థానికులు బండారి చేరాలు, జంపాల శ్రీనివాస్, రాజయ్య, సారయ్య, రమేష్ పాల్గొన్నారు.

సీహెచ్‌పీఎస్ జిల్లా కమిటీ ఎన్నిక



కాజీపేట అర్బన్: హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో చిందు హక్కుల పోరాట సమితి (సీహెచ్‌పీఎస్) హనుమకొండ జిల్లా నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. సీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా గజవెల్లి రాజు, కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా గద్దం శివకుమార్, ఉపాధ్యక్షులుగా ఏషోబు సుమన్, ఆదమ్, ప్రధాన కార్యదర్శిగా విధూమైశి, కార్యదర్శులుగా సతీష్, కిరిటీ రవి, రమేష్, భూషణం, ప్రభుదాస్, సభ్యులుగా ఆంజనేయులు, సల్మాన్, మంజునాథ్, గౌరవ అధ్యక్షులుగా భిక్షపతి, భూషణం, మధును ఎన్నుకున్నారు.

ఆలయ నిర్మాణానికి కృషి చేస్తా



హసన్‌పర్తి: రజకుల ఆరాధ్య దైవమైన మడేల్లేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హామీ ఇచ్చారు. 66వ డివిజన్ హసన్‌పర్తిలో ఆలయ నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే రమేష్‌ను హనుమకొండలోని ఆయన స్వగృహంలో రజకులు ఆదివారం కలిశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, రజక సంఘం అధ్యక్షుడు గోపరాజు ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి రాజు, మాజీ అధ్యక్షుడు ఎల్కరాజు సదానందం, సంఘం పెద్దలు కనకస్వామి, కుమారస్వామి, సారయ్య, మొగిలి, సుధాకర్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న బ్యాగు అప్పగింత



వరంగల్ క్రైం: హనుమకొండ జవహర్ కాలనీ క్రాస్ రోడ్డు వద్ద ఆటోలో పోగొట్టుకున్న బ్యాగును కమాండ్ కంట్రోల్ పోలీసులు కనుగొని బాధితురాలికి అందించినట్లు కమాండ్ కంట్రోల్ ఎస్సై శ్రావణి తెలిపారు. ఈనెల 18న సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో రూ.30 వేల విలువగల చీరలను హనుమకొండ జవహర్ కాలనీకి చెందిన మాలోతు వినోద కొనుగోలు చేశారు. చీరల బ్యాగ్‌ను ఆటోలో మర్చిపోయి దిగి వెళ్లారు. అనంతరం ఆమె ఆదివారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు గంట వ్యవధిలో ఆ బ్యాగ్‌ను గుర్తించి బాధితురాలికి అందించినట్లు ఎస్సై తెలిపారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఖిలా వరంగల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలి ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ పిలుపునిచ్చారు. వరంగల్ ఇసుక అడ్డా జంక్షన్ శాంతినగర్‌లోని రాజశ్రీగార్డెన్‌లో తూర్పు కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.

పొంచి ఉన్న సీజనల్ వ్యాధుల ముప్పు

- పలు కాలనీల్లో అటకెక్కిన పారిశుద్ధ్యం
- రోగాల బారిన పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

కాజీపేట: వర్షాలతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. కాజీపేట పట్టణంలోని అయా కాలనీల్లో వర్షపు నీరు నిలవడంతో పందులు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల బాట పడుతున్నారు. రోగాల నివారణకు ముందుజాగ్రత్తగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిఉండగా అవేమీ చేయడంలేదని ఆయా కాలనీల అభివృద్ధి కమిటీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు కాలనీల్లో అవగాహన క్యాంపులు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాల్సి ఉంది. ప్రజలు రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులు ప్రచారం చేయాల్సి ఉంది. సిబ్బంది కొరతతో అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్వాహకులు నామమాత్రంగానే సేవలు అందిస్తున్నారు. ఫలితంగా అనేక మంది ప్రజలు జ్వరాల బారినపడి ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి జేబులు గుళ్ల చేసుకుంటున్నారు. మురికి వాడల్లో నివసిస్తున్న పేదలు ప్రభుత్వ ఆస్పత్రులపైనే ఆధారపడాల్సిన దుస్థితి. కొన్ని సందర్భాల్లో ఆకస్మాత్తుగా వచ్చిన జ్వరాలతో తప్పనిసరి పరిస్థితుల్లో వారు దగ్గరలోని ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారు. వర్షాకాలంలో వారంలో ఒకరోజైనా ఆయా కాలనీల్లో వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తే సీజనల్ వ్యాధులను కొంతమేర అరికట్టవచ్చని పలువురు చెబుతున్నారు. దాదాపు అన్ని కాలనీల్లోని మురికి వాడల్లో రోడ్లు, డ్రెయినేజీలు సరిగా లేకపోవడం, ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో తాగునీరు కలుషితం అవుతోంది.



వైఎస్సార్‌నగర్ కాలనీలో చెత్తాచెదారం



ప్రశాంత్‌నగర్‌లో నిలిచిన వర్షపు నీరు

పాటించాల్సిన జాగ్రత్తలు

- ఇళ్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.
- వర్షపు నీరు నిలువకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- నీటిని కాచి చల్లార్చి వడబోసి తాగాలి.
- హోటళ్లు, ఫుట్‌పాత్‌లపై దొరికే ఆహార పదార్థాలను తినకూడదు.
- ఎప్పటికప్పుడు సమీపంలోని ఆస్పత్రులను సంప్రదించి వైద్యుల సలహాలు పాటించాలి
- ఇంటిలోని సంప్‌లు, ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- మురుగునీటి గుంతలను పూడ్చివేయాలి.
- వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి.

వ్యాధులపై అప్రమత్తంగా ఉన్నాం..

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉన్నాం. ఎప్పటికప్పుడు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మందులు అందుబాటులో ఉంచాం. ప్రజలు రోగాలబారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రచారం చేస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులపై వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రజలు కూడా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలి.

– డాక్టర్ మధులత, వైద్యాధికారి, సోమిడి

నగరాభివృద్ధికి సమష్టిగా పనిచేయాలి

హన్మకొండ అర్బన్: నగరాభివృద్ధికి అందరూ సమష్టిగా పనిచేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధులను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఆదేశించారు. నగరంలోని 60వ డివిజన్‌లోని వడ్డెపల్లి పార్కులో అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్య నాయకులు, పలు విభాగాల అధికారులతో ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో చీఫ్ విప్ మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకనుగుణంగా, నగరాభివృద్ధిలో భాగంగా రోడ్ల వెడల్పు, డ్రెయినేజీ నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సూచించారు. వడ్డెపల్లిలో సెప్టెంబర్ 3న మైసమ్మ, 10వ తేదీన పోచమ్మ పండుగలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదలకు 60వ డివిజన్ పరిధిలో పూర్తిగా ఇళ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తామని, పాక్షికంగా ఇళ్లు దెబ్బతిన్న వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. బీసీ బంధు పథకం ద్వారా అర్హులైన 300మందికి రూ.లక్ష రుణసాయాన్ని అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కార్పొరేటర్ మిడిదొడ్డి స్వప్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చీఫ్ విప్ వినయ్‌భాస్కర్

చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న సుంకర శ్రీనివాస్

హన్మకొండ చౌరస్తా: తల్లిదండ్రులు తమ పిల్లలకు చిరుధాన్యాల (మిల్లెట్స్)తో తయారుచేసిన ఆహార పదార్థాలను అందించాలని, తద్వారా వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని కరీంనగర్ పోలీస్ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ సుంకర శ్రీనివాస్ తెలిపారు. ప్రగళ్లపాటి ప్రకాశం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు (మిల్లెట్స్) – ప్రయోజనాలు' అనే అంశంపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ 4వ డివిజన్ పరిధి రెడ్డికాలనీలోని వికాస్ మాస్టర్జీ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ నేటితరం పిల్లల్లో అనేక మంది ఊబకాయంతో పాటు బీపీ, షుగర్ వ్యాధుల బారిన పడుతున్నారని చెప్పారు. అందుకు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడమే కారణమని వివరించారు. కార్యక్రమంలో ప్రగళ్లపాటి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రాజ్‌కుమార్, బాధ్యులు రేవతి, భూపాలపల్లి పోలీస్ అధికారి ఆర్.రమేష్, డీఎస్పీ విజయ్‌కుమార్, సింగరేణి రిటైర్డ్ ఈఈ ప్రభాకర్ రావు, రిటైర్డ్ డీఎఫ్‌ఓ పురుషోత్తం, పర్యావరణ శాస్త్రవేత్త రవిబాబు, నారాయణగిరి రాజు, కక్కెర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఖిలా వరంగల్: శంభునిపేటలో కాంగ్రెస్ నాయకురాలు, మాజీ మంత్రి కొండా సురేఖ ఆదివారం రాత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి చేయాలి

న్యూశాయంపేట: ముస్లిం మైనార్టీల విద్యాభివృద్ధికి సహకారం, సలహాలు, సూచనలు అందించాలని జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది. జేఏసీ కన్వీనర్ మిస్బొద్దీన్ అధ్యక్షతన హనుమకొండ ముస్లిం కమ్యూనిటీ సెంటర్‌లో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలోని వివిధ ఎడ్యుకేషన్ సొసైటీల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు నడుస్తున్నాయని, వాటి అభివృద్ధికి విద్యావేత్తలు, ఎన్‌జీఓలు, ఎన్‌ఆర్‌ఐలు పాటు పడాలని కోరారు. సంస్థలు తమ స్వలాభం కోసం కాకుండా ముస్లిం సమాజం కోసం పాటు పడాలని సూచించారు. మైనార్టీలు అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో జేఏసీ ఏర్పడిందని వివరించారు. సమావేశంలో కోకన్వీనర్లు అఫ్జల్ మొహియొద్దీన్, మహ్మద్ సలీం, సభ్యులు సిరాజ్ అహ్మద్, ఎంఏ.కలీం, ఖలీద్ సయిద్, మస్లియొద్దీన్, అయాబ్, మజీద్ అహ్మద్, సర్వర్ మొహియొద్దీన్, కలీమొద్దీన్, అజీమొద్దీన్, ఖలీఖ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జేఏసీ ప్రతినిధులు

జహీరుద్దీన్‌కు జర్నలిస్టుల నివాళి



జహీరుద్దీన్‌కు నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

నయీంనగర్: ఇటీవల మృతి చెందిన సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్‌కు జర్నలిస్టులు నివాళులర్పించారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ అధ్యక్షతన జహీరుద్దీన్ అలీఖాన్ సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జహీరుద్దీన్ చిత్రపటానికి ఆయన కుటుంబ సభ్యులు, ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సియాసత్ న్యూస్ ఎడిటర్ అమెర అలీఖాన్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం జహీరుద్దీన్ నిరంతరం తపించేవారని గుర్తుచేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి జహీరుద్దీన్ ఎంతో కృషి చేశారన్నారు. వరంగల్ శాంతి సంఘం అధ్యక్షుడు డాక్టర్ అనీష్ సిద్దిఖీ, వరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, జహీరుద్దీన్ అలీఖాన్ కుమారులు ఫక్రుద్దీన్ అలీఖాన్, అస్గర్ అలీఖాన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

3న పద్మశాలి శంఖారావం సభ




పద్మశాలి శంఖారావం సభ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

వరంగల్: పద్మశాలి సమాజ సంక్షేమం, అభివృద్ధి, రాజ్యాధికారమే లక్ష్యంగా సెప్టెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లోని 'కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణం' సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన పద్మశాలి శంఖారావం సభను విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్ పిలుపునిచ్చారు. ఈమేరకు సభ వాల్‌పోస్టర్లను కొత్తవాడ పద్మశాలి భవన్‌లో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు వరంగల్ జిల్లా పద్మశాలి కుల బాంధవులు, చేనేత కార్మికులు, పరపతి సంఘాల ప్రతినిధులు, చేనేత సహకార సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వడ్నాల నరేందర్, గోరంటల రాజు, యెలగం శ్రీనివాస్, బాసాని శ్రీనివాస్, రామాబాబురావు, మార్గం మల్లయ్య, గుండు కామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తూర్పులో కాషాయ జెండా ఎగరేస్తాం

కాశిబుగ్గ / ఖిలా వరంగల్ : వచ్చే ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామని బీజేపీ రాష్ట్ర నేత, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఓసిటీలోని క్యాంపు కార్యాలయంలో 40వ డివిజన్ కరీమాబాద్‌కు చెందిన పలువురు బక్కి ఓంసాయి పటేల్ ఆధ్వర్యంలో బీజేపీలో ఆదివారంలో చేరగా వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ప్రదీప్‌రావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరిపాలన దక్షత, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని చెప్పారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రదీప్‌రావు

దీక్షలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు



దీక్షలో పాల్గొన్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లోని 1,445 మంది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ స్టేట్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ జేఏసీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఆదివారం నిర్వహించిన సమూహ సమర దీక్షకు కాకతీయ యూనివర్సిటీలోని కొంతమంది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు తరలివెళ్లి అక్కడి సమర దీక్షలో పాల్గొన్నారు. దీక్షలో అసోసియేషన్ కేయూ బాధ్యులు, తెలంగాణ జేఏసీ బాధ్యులు డాక్టర్ చిర్ర రాజు, జేఏసీ కోకన్వీనర్ డాక్టర్ వెంకటగోపీనాథ్, కేయూ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లు మంథిని శంకర్, రాధిక, సత్య జూల, నాగేశ్వర్, నాగయ్య, సాంబశివరావు, రేఖ, మంజుల పాల్గొన్నారు.

నవ భారత నిర్మాత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ



డీసీసీ భవన్‌లో రాజీవ్‌గాంధీకి నివాళులర్పిస్తున్న నాయిని, నాయకులు



కేక్ కట్‌చేస్తున్న స్వర్ణ



వరంగల్: వెంకట్రామ జంక్షన్‌లో..

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని కాంగ్రెస్ భవన్‌లో భారత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, టైలర్ స్ట్రీట్, ఎంజీఎం జంక్షన్లలోని రాజీవ్‌గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి దేశానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. నవ భారత నిర్మాత, భారత్‌లో ఐటీ రంగానికి పునాదులు వేసిన దూరదర్శి రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు నమిండ్ల శ్రీనివాస్, ఈవీ.శ్రీనివాస్, మీర్జా అజీజుల్లా బేగ్, బొమ్మతి విక్రమ్, కూర వెంకట్, గుంటి స్వప్న, ఎంవీ.సమత, పల్లకొండ సతీష్ పాల్గొన్నారు.

18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించారు

ఖిలా వరంగల్: దేశంలోని యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, సాంకేతిక పరిజ్ఞానం అందించిన మహనీయుడు మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ కొనియాడారు. ఈమేరకు వరంగల్ శివనగర్‌లో నగర మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో గజ్జల లింగమూర్తి, జన్ను రవి, జీ.రవి, సునీల్, కోదాటి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



కాజీపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

రాజీవ్‌గాంధీతోనే దేశంలో సాంకేతిక విప్లవం

వరంగల్: దేశంలో సాంకేతిక విప్లవానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నాంది పలికారని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వెంకట్రామ జంక్షన్‌లో రాజీవ్ చిత్రపటానికి మీసాల ప్రకాశ్, నాయకులు ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు గూడ శారద, దేవసాని కీర్తి, జహీరా, కూచన రవీందర్, ఎర్రం కమల్, పోలెపాక విశాల్, ఎస్.చిన్న, పీ.శ్రీధర్, సురేందర్, విష్ణు, లోకేష్, నగేష్ పాల్గొన్నారు.

నవభారత నిర్మాణానికి పునాది వేశారు

కాజీపేట: నవభారత నిర్మాణానికి పునాది వేసింది రాజీవ్‌గాంధీయేనని కాంగ్రెస్ నేత మహ్మద్ అంకుస్ అన్నారు. కాజీపేట విష్ణుపురిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఇప్ప శ్రీకాంత్, సంగాల ప్రశాంత్, నాగపురి లలిత, షేక్ అజ్గర్, పోగుల సంతోష్, రంగు సుధీర్, పాక భాస్కర్, కల్వచర్ల అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

సీతంపేటలో రాజీవ్‌కు నివాళి

హసన్‌పర్తి: రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను హసన్‌పర్తి మండలం సీతంపేటలో ఆదివారం జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చేరాలు, ఏపీసీఎస్ మాజీ చైర్మన్ తోకల లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మధుసూదన్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ తిరుపతి, నాయకులు నద్దునూరి రవీందర్, యుగంధర్, రాజమల్లారెడ్డి, జగన్, కుమారస్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలి



బ్యూటీషియన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ చందన

కరీమాబాద్: ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన అన్నారు. గ్రేటర్ పరిధిలోని 42వ డివిజన్ రంగశాయిపేట మహిళా స్వశక్తి భవనంలో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యూటీషియన్ కోర్సు శిక్షణ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీఒక్కరు స్వశక్తితో ఎదిగేందుకు ఉపాధి మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. శిశు వికాస కేంద్రం మేనేజర్ జయశ్రీ మాట్లాడుతూ నెల రోజుల పాటు నిర్వహించే శిక్షణ శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూర్యకళ, ఆర్‌పీలు కవిత, రమ, శ్రీకళ, మహేశ్వరి, హేమలత, సునితాసింగ్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్‌కు సముచిత స్థానం కల్పించాలి



సీతారాం నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు

హన్మకొండ: మాజీ ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్‌కు సముచిత స్థానం కల్పించాలని గిరిజన సంఘాల ప్రతినిధులు కోరారు. హనుమకొండ టీచర్స్ కాలనీఫేజ్–2లోని తన స్వగృహంలో పుట్టినరోజు వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల నాయకుల మధ్య సీతారాం నాయక్ ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా సంఘాల నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఎన్పీడీసీఎల్ శాఖ అధ్యక్షుడు వాలు నాయక్, కార్యదర్శి అజ్మీరా శ్రీరాం నాయక్, ఆయా సంఘాల నాయకులు రాజశేఖర్ కే.బీ.రాజేందర్, జీ.స్వామి నాయక్, ధరావత్ లక్ష్మణ్ నాయక్, ఎల్.శశికాంత్ నాయక్, జవహర్‌లాల్, తారాచంద్, కే.రవి, వీ.రవి, దేవా తదితరులు పాల్గొన్నారు.